
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 గురువారం సెప్టెంబర్ 07 2023 https://vijayamdaily.com



# ఖమ్మం గడ్డపై గులాబీ దండు




# బీఆర్ఎస్ టార్గెట్ ఆ ఇద్దరేనా..?

## గెలుపు కోసం బీఆర్ఎస్ కొత్తవ్యూహం

- ఇంచార్జ్‌లను నియమించిన అదిష్టానం
- నియోజకవర్గాల్లో దూకుడు పెంచిన ఇంచార్జ్‌లు
- ఆ ఇద్దరిపై విమ్మర్శనాస్త్రాలు
- బీఆర్ఎస్ లక్ష్యం చేరేనా..?

6లో...

ఖమ్మం గుమ్మంలో గులాబీ దండు దూకుడు పెంచింది.. కాంగ్రెస్‌కు కంచుకోటగా మారిన ఖమ్మం జిల్లాను కారు జిల్లాగా మార్చేందుకు గులాబీ బాస్ అస్త్రశస్త్రాలను ప్రయోగిస్తున్నారు.. అందులో భాగంగానే బీఆర్ఎస్ దళం సరికొత్త వ్యూహానికి పదునుపెట్టింది.. అగ్రనేతలిద్దరిపై గురిపెట్టింది..విమ్మర్శేల అస్త్రంగా మలుచుకుని బాణాలను వదిలే ప్రయత్నం చేస్తోంది.. ఆ ఇద్దర్ని టార్గెట్ చేసింది.. తప్పిదాలను బయటపెడుతూ ప్రజల్లో పలచన చేసే ప్రయత్నంలో మునిగింది.. అందుకే నియోజకవర్గాలకు ధీరులను పంపించింది.. ఎంపీలు, ఎమ్మెల్సీలను ఆయుదంగా మార్చి యుద్దానికి పంపించింది.. అవసరమైన చోట ఆటాడేందుకు సిద్దమవ్వాలని చెప్పింది.. ఖమ్మం గుమ్మంలో కారు పార్టీని రేపరేపలాడించే ప్రయత్నం చేస్తోంది..? కానీ ఖమ్మం జిల్లాలో కారుపార్టీ లక్ష్యం నేరవేరుతుందా..? సీఎం కేసీఆర్ పంపించిన బాణాలు ప్రత్యర్థుల గుండెలను చీల్చేస్తాయా..? లేదంటే పగలిపోయి పార్టీ అధినేత పరువు తీస్తాయా..? విజయం తెలుగు దినపత్రిక అందించే రాజకీయ విశ్లేషణాత్మక కథనం మీకోసం.

---

# ఖమ్మంలో కాంగ్రెస్ జోష్..!

- ఎన్నికల ప్రచారం షూరు చేసిన కాంగ్రెస్
- 3వ డివిజన్ నుంచి గడపగడపకు కాంగ్రెస్‌తో దూకుడు పెంచిన పొంగులేటి
- అందరి చూపు... కాంగ్రెస్ వైపేనంటున్న మాజీ ఎంపీ
- రాష్ట్రం యావత్తు హస్తం రావాలని కోరుకుంటున్నారు
- అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్

6లో...



# పాలేరు టిక్కెట్ రాయలకు ఇవ్వండి

## కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉన్న రాయల అవసరం

## ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ

(నేలకొండపల్లి-విజయం న్యూస్)

పార్టీ కష్టకాలంలో పదేళ్ల పాటు పార్టీ, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ పాలేరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు అండగా నిలిచిన పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుకు పాలేరు టిక్కెట్ ను కేటాయించాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్లో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ ఇరవై సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎంతోమంది కి టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సాయం అందించారన్నారు. తొమ్మిది సంవత్సరాల పాటు పాలేరు లో కాంగ్రెస్ పార్టీని నడిపించిన టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుకి పాలేరు టిక్కెట్ ఇవ్వాలని అంజని తెలిపారు.కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉన్న



నాయకుడు రాయల నాగేశ్వరరావుని పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు కష్ట కాలం లో ఉన్న సమయంలో నేనున్నానంటూ నాగేశ్వరరావు గారు భరోసా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పోటీ చేసి పార్టీకి ఉన్న ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించిన నాయకుడన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్గంలో ముందుండి నడిపించిన ఏకైక నాయకుడు రాయల నాగేశ్వరరావు మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తో పాల్గొనడం తో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జిల్లాల్లో ముందుండి నడిపించారని చెప్పారు. ఎండనక, వాననక నిరంతరం కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు విస్తృత ప్రచారం చేసారని ఇప్పటికైనా ఆయన కష్టాన్ని గుర్తించి పాలేరు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాయల నాగేశ్వరరావుకి ఇవ్వాలని కోరుతున్నామని జెర్రిపోతుల అంజని అంజని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,పగిడికత్తుల సుదర్శన్, మద్ది రాజారెడ్డి,వల్లభోయిన శ్రీనివాస్,మార్తి కోటి, పగిడిమర్రి అజయ్, భానోతు నరేష్,సంపేట ప్రశాంత్,జంగా బాలకృష్ణ, పెద్దపాక ముత్తయ్య,గట్టిగుండ్ల విజయ్, దనవత్ సంతోష్, కుమ్మరి వీరబాబు, హరి, బాలాజీ,కాసాని వెంకటేష్,అనంతు నాగేంద్ర బాబు, సునీల్,రంజిత్, వడ్డె సుదీర్, మధు, మేకపోతుల సురేష్, అనంతు మనోజ్, తోట వాసు, తాత దిలీప్, కోడిరెక్కల శ్రీకాంత్, పగిళ్ల సాయి,పల్లపు రంగ, కిన్నెర రమేష్, రాంబాబు, వెంకటేష్, కోడిరెక్కల వినోద్, కుక్కల శ్రీను, ఉపేందర్, నవిలి వీరబాబు, పరిమి వీరబాబు,జానీ, శ్రీను, గట్టిగుండ్ల నాగరాజు, మాదారపు హేమంత్ తదితరులు పాల్గొన్నారు..




## వెంకటరమణను పరామర్శించిన రాయల

(కూసుమంచి-విజయంన్యూస్)

పాముకాటుకు గురై హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం కూసుమంచి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరమణ ను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులను కోరారు. అలాగే చెన్ను వెంకటరమణకు, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని తిరిగి కొద్ది రోజుల్లోనే కూసుమంచి ఇంటికి రావాలని, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నాలని కోరారు.

# సైబర్ ఆధారిత నేరాల కట్టడి అవసరం

- అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పోక్సో యాక్ట్ ,ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి
- ఈనెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి
- సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

సైబర్ ఆధారిత నేరాలను మరింత సమర్ధవంతంగా కట్టడి చేసేందుకు ఏర్పాటైన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా నేరాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..హ్యాకింగ్, ఫిషింగ్, సైబర్ భద్రతపై శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధమైన పోలీస్ అధికారులు సైబర్ మోసగాళ్ల ఆటకట్టించేలా ఈ విభాగం పకడ్బందీగా పనిచేస్తుందని తెలిపారు. సైబర్ నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం, ఆయా రాష్ట్రాల సహకారంతో పట్టుకోవడం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెలికం ఆపరేటర్ల నోడల్ ఏజెన్సీలతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ నేర గాళ్లు కొల్లగొట్టిన డబ్బును స్తంభింప జేయడం. నకిలీ బ్యాంకు ఖాతాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉన్న ఫోన్ నంబర్లను గుర్తించి నియంత్రించడం. పలుమార్లు నేరాలకు పాల్పడే అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ నిందితులను గుర్తించి ఛేదించడం వంటి కీలకమైన పాత్రను సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగం పోషిస్తుందని తెలిపారు. ఈనెల 9న న్యాయస్థానాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూ తగాదా, చిట్ఫండ్, రోడ్డు ప్రమాద, ఎక్సైజ్, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా చేసే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలకు ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే నిర్వహణ సులభతరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా క్రిటికల్, వల్నేరబిలిటీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టత వుండాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాజకీయ ఘర్షణలకు తావు లేకుండా నిఘా వ్యవస్థ పటిష్టమైన పర్యవేక్షణ వుండాలని అన్నారు. పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

# బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం**

**బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో బిసి డిక్లరేషన్ సభ సభ్యులు నాగా సీతారాములు**

(కొత్తగూడెం-విజయంన్యూస్)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఇవ్వబోయే ప్రాధాన్యతపై సభ పెట్టి బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీసీల సమస్యలపై చర్చ జరిపి వాటిపై డిక్లరేషన్ సభ ద్వారా భరోసా కల్పించాలని బిసి డిక్లరేషన్ సభ నిర్వహిస్తున్న వేళ చైర్మన్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గాంధీభవన్లో బీసీ డిక్లరేషన్ సమావేశం నిర్వహించారు. డిక్లరేషన్ లో ప్రకటించాల్సిన అంశాలపై సూచనలు, సలహాలను ఇవ్వాలని ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, డిక్లరేషన్ కమిటీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు బిసి డిక్లరేషన్ సభలో బడుగు బలహీన వర్గాలైన బీసిలకు సంబంధించిన అందరికి చేయబోయే సంక్షేమాన్ని, వారికి అందిచబోయే అభివృద్ధి గురించి స్పష్టం చేయగలిగితే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో బిసిల కోసం ఎం చేసింది ఇప్పుడు ఎం చేయబోతుందో చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ లకు అసెంబ్లీ, పార్లమెంట్, రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చి రాజ్యాధికారం దక్కేలా చూడాలన్నారు. బీసీ లోని అన్ని కులాలకు చెందిన ప్రజలకు భరోసా కల్పించాలని, కుల జనగణన జరిపి వారికి సంక్షేమ పథకాల్లో సమాన వాటా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇరు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను మార్పులు చేశారే తప్ప కొత్తగా ఏవి అందుబాటులో తీసుకురాలేదన్నారు. దళిత, గిరిజనుల కోసం ఏవైతే పథకాలు అందించనున్నారో అలానే బీసీల కోసం కూడా అమలు చేయగలిగితే కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతపై సిఫార్సులు చేయాలని కోరారు. గాంధీభవన్లో జరిగిన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, కుమార్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు జకారం శేకర్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి

## కోదండ రామాలయ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములు నాయక్



(వైరా-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్న కెసిఆర్‌కి, శ్రీరాముడి ఆశీర్వాదంతో మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నరని వైరా ఎమ్మెల్యే రామలు నాయక్ కొని యాడారు. వైరా పట్టణ కేంద్రం లోని శ్రీ కోదండ రామాలయం లో రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యబాబు ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు రాములు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి రామాలయ కాంప్లెక్స్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ముఖ్యంగా అన్ని మతాలను సమానంగా గౌరవించుకుంటూ, అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇచ్చుకుంటూ గౌరవించుకుంటూ పోతున్నామని ,అందుకు రాబోయే రోజులలో ఆ శ్రీరాముడు యొక్క ఆశీర్వచనాలతో మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ,అదేవిధంగా వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అందుకు మీ యొక్క సహాయ సహకారాలు తెలంగాణ రాష్ట్రానికి, కేసీఆర్ కి కావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణారావు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, రామాలయం డైరెక్టర్స్, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పీటీసీ నంబూరు కనకదుర్గ, కౌన్సిలర్ మాదినేని సునీత, కౌన్సిలర్స్ ఇమ్మడి రామారావు, వనమా విశ్వేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ బీబా సాహెబ్,పల్లిపాడు దేవస్థానం చైర్మన్ ఎనగంటి కృష్ణ,డాక్టర్ కాపా మురలీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి ,పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు మద్దెల రవి, బాణాల వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ మోటాపోతుల సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, పట్టణ నాయకులు ఎదునూరు శ్రీనివాసరావు, కర్నాట హనుమంతరావు,వేముల రవి ,నందిగామ మనోహర్ పణితి సురేష్, మెరుగు రత్నరాజు, దాసర శ్రీను,తడికమల నాగేశ్వర రావు, కరుణాకర్, షేక్ సైదా, సింగవరపు నరేష్,కార్మిక సంఘం నాయకులు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు, వేల్పుల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములు నాయక్



**(వైరా-విజయం న్యూస్)**

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఎంతో మందికి ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కొనిజర్ల మండలానికి సంబంధించిన 08, వైరా టౌన్ కి సంబంధించిన 07 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం విలువ రూ 4,04,500 విలువ కల్గిన చెక్కులను వైరా శాసనసభ్యులు రాములు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజులలో కేసీఆర్ గారిని మూడోసారి ముఖ్యమంత్రి చేసి ఈ రాష్ట్ర అభివృద్ధిలో, ఈ రాష్ట్ర సంక్షేమానికి మీరందరూ మద్దతుగా నిలవాలని, పిలుపునిచ్చారు. మరొకసారి వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు. వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణ అర్జున్ రావు, ఎంపీపీ వేల్పుల పావని ,జడ్పీటీసీ నంబూరు కనకదుర్గ , కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోడపోతుల బాబు ,సుడా డైరెక్టర్ బండారి కృష్ణ,,పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి,కౌన్సిలర్స్ వనమా విశ్వేశ్వరరావు ,ఇమ్మడి రామారావు ,సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ బీబా షాహెబ్, ఏడో వార్డ్ ఇంచార్జ్ పనితి సురేష్ ,ఎనిమిదో వార్డ్ ఇంచార్జ్ నందిగామ మనోహర్, రెండో వార్డ్ ఇంచార్జీ వేముల రవి, పట్టణ నాయకులు ఎదునూరి శ్రీనివాసరావు, కర్నాటి హనుమంతరావు, , మండల యువజన విభాగం అధ్యక్షులు జీవ్వాజీ నాగరాజు,వైరా మండల సీనియర్ నాయకులు కరుణాకర్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, దాసరి శ్రీను, మెరుగు రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిని సన్మానించిన తుమ్మల



**ఏన్కూరు, సెప్టెంబర్ 6(విజయం న్యూస్):**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నుంచి అభ్యుదయ రైతు పురస్కారం అందుకున్న ఇమామ్ నగర్ గ్రామానికి చెందిన రైతు వెనిగండ్ల శ్రీహరిని బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరులో సన్మానించారు. అనంతరం మండల కమ్మ సంఘం అధ్యక్షుడు తోట రాధాకృష్ణను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మేడ ధర్మారావు, తాళ్లూరి నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు, తాళ్లూరి అప్పారావు, బానోతు రామారావు, పులబాల నరసింహారావు, యంద్రాతి శ్రీనివాసరావు, జనార్ధన్, వీరభద్రం, ప్రహ్లాద రావు, జాగర్లమూడి సురేష్, రేగళ్ల నాగయ్య, మాదినేని లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మువ్వా జన్మదిన వేడుకలు

### అభినందనలు తెలిపిన పొంగులేటి

**(ఖమ్మం-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం మాజీ డీసీసీబీ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి శీనన్న, ముువ్వా విజయబాబు అభిమానులు వందల సంఖ్యలో తరలివచ్చారు. ముువ్వాతో పొంగులేటి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు.



# మహిళా శక్తి ఏంటో నిరూపించాలి

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జీ షాహిన

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రాబోవు ఎన్నికల్లో మహిళా శక్తి ఏంటో నిరూపించాలాని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంఛార్జి షాహిన పాలఖడ్ తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యకరమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జ్ షాహిన, ఖమ్మం పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ అమర్జహాన్ బేగం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. తొమ్మిది ఏండ్ల కాలంలో మహిళల పై దాడులు పని ప్రదేశంలో మహిళల పై వేదింపులు ఎన్నో జరిగాయని అన్నారు. మహిళకు అన్ని విధాలా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం షాహిన, అమర్జహాన్ బేగం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు గౌరవ మర్యాదలు అందుతాయని, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ముందు ఉంటుందని కర్ణాటక రాష్ట్రం మే ప్రత్యేక నిదర్శనమని తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల బలోపేతంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని గుర్తు చేశారు. అనంతరం 32వ డివిజన్లో కడపకు తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, స్వరూప, పద్మజా రెడ్డి, చంద్రకళ, లక్ష్మి, ఝాన్సీ, పుష్ప, దివ్య, రేణుక,అనూష, ప్రియాంక, అన్ని మండలాల మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి...

## ఉద్యోగుల జాక్ మండల అధ్యక్షుడు మైసయ్య

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉద్యోగుల జాక్ మండల అధ్యక్షుడు మైసయ్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలో భాగంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ధర్నాచౌక్ లో మండల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైసయ్య మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో 12 సంవత్సరాలుగా చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నామన్నారు. పెరుగుతున్న ధరలతో జీతం సరిపోక కుటుంబం గడవడం ఇబ్బందికరంగా ఉందన్నారు. రెగ్యూలర్ చేయాలని అప్పటి వరకు తమకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని కోరారు. టైం స్కేల్ సాధించేవరకు నిరంతరంగా ఉద్యమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మధు, తులసి, రాజ్ కుమార్, వెంకట్ కుమార్, ఉపేందర్, రవి, వెంకటేశ్వర్లు, సుజాత, మణెమ్మ, జాఫర్ పాల్గొన్నారు.

# నామ కృషితో రోడ్లకు మహర్దశ

- నామ కృషితో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.95 కోట్ల 53 లక్షలు మంజూరు
- గిరిజన గ్రామాల్లో కనీస వసతుల కల్పన
- నెరవేరిన లాలాపురం వాసుల చిరకాల వాంఛ
- ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్న నామకు కృతజ్ఞతలు
- సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు నామ ధన్యవాదాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 06(విజయంన్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన గ్రామాల్లోని పలు రోడ్లకు మహర్దశ పట్టబోతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మించేందుకు తెలంగాణా ప్రభుత్వం రూ.95 కోట్ల 53 లక్షల 31 వేల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బీటీ రోడ్లు నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో ఎంపీ నామ నాగేశ్వరరావు భారీగా నిధులు మంజూరు చేయించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని నామ నాగేశ్వరరావు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ పరిధిలో దాదాపు అన్ని ఏజెన్సీ మండలాలకు ప్రభుత్వం బీటీ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేసిందని చెప్పారు. వైరా,కొణిజర్ల , ఏన్కూరు, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఆకారేపల్లి, కామేపల్లి, జూలూరుపాడు, అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, ఆళ్లపల్లి, మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం,గుండాల, బూర్గంపాడు, బయ్యారం, గార్ల, టేకులపల్లి మండలాల్లోని గిరిజన గ్రామాల్లో పెద్ద ఎత్తున బీటీ రోడ్లు నిర్మాణానికి నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారని నామ నాగేశ్వరరావు వెల్లడించారు. సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు ఎంపీ నామ ధన్యవాదాలు తెలిపారు. గిరిజన , దళిత గ్రామాలకు కనీస సౌకర్యాల కల్పనకు సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని, అందులో భాగంగానే మారుమూల గిరిజన గ్రామాలను కలుపుతూ పెద్ద ఎత్తున బీటీ రోడ్లు నిర్మిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు కల్పనకు భారీగా నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. జూలూరుపాడు మండలం అనంతారం-



నల్లబండబోడు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్ల 50 లక్షలు, ఇదే మండలం తవిసగుట్ట తండా-మచినేనిపేట తండా హరిజన వాడ కు రూ. కోటి మంజూరయ్యాయి. ఇదే మండలం భోజ్యతండా-రాజరావుపేట రోడ్డు నిర్మాణానికి రూ. కోటి మంజూరు కాగా కొణిజర్ల మండలం పిడబ్ల్యూ రోడ్డు నుంచి (వయా లాలాపురం) శాంతి నగర్ ఎస్టీ కాలనీ వరకు నిర్మించే రోడ్డుకు రూ. 4 కోట్ల 10 లక్షలు మంజూరయ్యాయి. అలాగే ఏన్కూరు మండలం హిమాం నగర్ - భద్రు తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4కోట్లు , కారేపల్లి మండలం రాయగూడెం - రూక్కీ తండా కు రూ. 80 లక్షలు, కామేపల్లి మండలం రూక్కీ తండా కు రూ. 80 లక్షలు, సింగరేణిలో బాణోత్ బిక్షం ఇంటి నుంచి టు బీహెచ్చే కాలనీ విశ్వనాథపల్లి వరకు నిర్మించే రోడ్డుకు రూ.80 లక్షలు, కారేపల్లి విశ్వనాథపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి విశ్వనాథపల్లి చెక్ డ్యామ్ వరకు నిర్మించే రోడ్డుకు రూ 2 కోట్లు, తిరుమలా యపాలెం మండలం చంద్రు తండా ఆర్ అండ్ బి రోడ్డు - జాతీయ రహదారి 365 వరకు నిర్మించే రోడ్డుకు రూ.80 లక్షలు మంజూరు కాగా ఇదే మండలం ఆర్ అండ్ బి రోడ్డు - రవిశేట్ల తండా - హైదర్ సాయిపేట రోడ్డు కు రూ. 2 కోట్ల 40 లక్షల నిధులు మంజూరయ్యాయని నామ నాగేశ్వరరావు తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పాత మారేడుబాక రోడ్డుకు రూ. 80 లక్షలు, చర్ల మండలం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జాతీయ రహదారి 365 వరకు నిర్మించే రోడ్డుకు రూ. 1కోటీ 20 లక్షలు మంజూరైనట్లు నామ చెప్పారు.

### .నామకు రుణ పడి ఉంటాం

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటి లోని 18,19,వ వార్డుల(లాలాపురం) ప్రజల చిరకాల కోరిక నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ నామ కృషితో కొత్త లాలాపురం నుండి (వయా పాత లాలాపురం) వైరా శాంతినగర్ వరకు ఉండి, నడవటానికి వీలుకానటువంటి మట్టిరోడ్డును తారురోడ్డుగా నిర్మాణం చేయడం కోసం రూ.4 కోట్ల 10 లక్షలు మంజూరయ్యాయి. వైరా మున్సిపాల్టీ ఎన్నికల సందర్భంలో గ్రామం లోని 18,19,వార్డుల అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారానికి వచ్చిన సందర్భంలో ఎంపీ నామ నాగేశ్వరావు ను గ్రామ ప్రజలు కలిసి ఈ రోడ్డు మంజూరు చేయాలని కోరగా నామ స్పందించి సీఎం కేసీఆర్ తో మాట్లాడి మంజూరు చేయించారు. ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకొని తమకు తారురోడ్డు మంజూరు చేయించిన ఎంపీ నామ నాగేశ్వరరావుకు లాలాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు , ఎంపీ నామకు రుణపడి ఉంటామని చెబుతూ రాబోయే ఎన్నికల్లో గ్రామ ప్రజలందరమూ బిఆర్ ఎస్ పార్టీకి ఓట్లు వేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించి , రుణంతీర్చు కుంటామంటూ లాలా పురం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈనెల 15న టెట్ పరీక్ష

- రోజుకు రెండు పేపర్లు.. 2.30గంటల పరీక్ష
- హాజరుకానున్న 12,923 మంది అభ్యర్థులు
- కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 6(విజయంన్యూస్):**

ఈ నెల 15న జిల్లాలో జరిగే టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. టెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. సెప్టెంబర్ 15న ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. టెట్ పరీక్షల కోసం జిల్లాలో ఉదయం పరీక్షకు 54, మధ్యాహ్నం పరీక్షకు 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 12923 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 10480 మంది అభ్యర్థులు హాజరవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం ఉండే విధంగా ఉండాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాల వద్దకు బస్సులు ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రహరీ గోడల వద్ద సైతం భద్రత, ఎట్టి పరిస్థితుల్లోనూ పేపర్ లీకేజీ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మేమంతా మీవెంటే.. తుమ్మల అనుచరులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 6(విజయం న్యూస్):**

మేమంతా మీ వెంటే ఉంటామని, మీరు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అనుచరులు అన్నారు. బుధవారం ఏన్కూరులో గుత్తా సాయిరాం వివాహ వేడుకకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అనుచరులు, అభిమానులు కలుసుకున్నారు. తాను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని భావిస్తే తన వెంట రావాలని తుమ్మల నాగేశ్వరరావు అనటంతో మీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందని, తామంతా మీ వెంటే ఉంటామని కార్యకర్తలు, అనుచరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, తాళ్లూరి నరసింహారావు, బానోతు రామారావు, యండ్రాతి శ్రీనివాసరావు, రేగళ్ల నాగయ్య, పులబాల నరసింహారావు, మాదినేని లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ అభివృద్ధి ఎజెండా.. ఇక్కడ ఆందోళన బాట

**సాదాసీదాగా ఖమ్మం నగరపాలక సంస్థ సర్వసభ్యసమావేశం**
**ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ కార్పొరేటర్లు**
**అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించిన కార్పొరేటర్లు**
**22 అంశాలతో ఎజెండాను ఆమోదించిన పాలక సభ్యులు**
**బీఆర్ఎస్ పాలనతోనే ఖమ్మం సర్వోముఖాభివృద్ధి జరిగిందన్న తాతామధు**



**ఖమ్మం, సెప్టెంబర్ 6(విజయంన్యూస్):**

ఖమ్మం నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశంలో సాధాసీదాగా జరిగింది.. పలు అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రతిపాధించగా, మేయర్, సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.. కాగా కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రతిపక్ష కార్పోరేటర్లను పట్టించుకోవడం లేదని, అవినీతి జరిగిందని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ కార్పోరేటర్లు ఆందోళన చేశారు..దీంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకున్నప్పటికి సమావేశం అనంతరం ఎవరికివారు వెళ్లిపోవడంతో సమావేశాన్ని ముగించారు.

### ఖమ్మం నగరంఅభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది: మేయర్

ఖమ్మం నగర పాలక సంస్థ అభివృద్ధిపథంలో పయనిస్తూ, రాష్ట్రంలో ఆదర్శ నగర పాలక సంస్థగా రూపుదిద్దుకుందని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నగర మేయర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ప్రవేశపెట్టిన 22 అంశాలతో కూడిన ఎజెండాను సభ్యులు ఆమోదించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషితో ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా, ఇంజనీరింగ్, పరిపాలన, నగర ప్రణాళిక, పారిశుద్ధ్యం, ఆరోగ్య వంటి విభాగాలకు సంబంధించి ఆమోద ప్రతిపాదనలు, అదే విధంగా కార్పొరేషన్ లోని 60 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు నిధులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి వంటి పలు కీలక ప్రధాన అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ ఖమ్మంలో గడిచిన నాలుగేళ్లలో నలుదిక్కులు కవర్ చేస్తూ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మా హాయంలో గోళ్ళపాడు చానల్ పునరుద్దరణ, లకారం ట్యాంక్ బండ్, అద్భుతమైన పార్కులు, బహిరంగ మరుగుదొడ్లు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఓపెన్ జిమ్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లు, అదర్శ కార్యాలయాల నిర్మాణాలు, మెడికల్ కళాశాల నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన అద్భుతంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఖమ్మం సమగ్రాభివద్ధి జరిగిందన్నారు. మరింతా జరిగే అవకాశం ఉందని అన్నారు. పార్టీలకు అతీతంగా అందరు కార్పోరేటర్లను కలుపుకుని పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, కార్పోరేటర్లు, అధికారులందరికి ధన్యవాదాలు తెలిపారు.

### బీఆర్ఎస్‌తోనే ఖమ్మం అభివృద్ధి: తాతామధు

ఖమ్మం నగరం సుందరంగా తయారైందని, గత పదేళ్లకు ఇప్పటికి నక్కకు నాగలోకానికి తేడా ఉన్నట్లుగా ఉందని ఎమ్మెల్సీ తాతామధుసూదన్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే ఖమ్మం అభివృద్ధి జరిగిందన్నారు. మురికి కూపంగా ఉన్న ఖమ్మం నేడు సీతాకోకచిలుక లా తయారు చేయడం జరిగిందన్నారు. ఈక్రెడిట్ అంతా సీఎం కేసీఆర్ కు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు. మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, నగరపాలక సంస్థ పాలకమండలికి కచ్చితంగా సహాకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణాలాల్, డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, మేనేజర్. విజయానంద్, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, మలేరియా తదితర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### మేయర్‌పై కాంగ్రెస్ ఆరోపణలు

ఖమ్మం నగరం పాలక సంస్థ అధికారపాలకులు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బులు దోచుకోవడం, దాచుకోవడంలో అభివృద్ధి చెందారని కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు ఆరోపించారు. బుధవారం ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరుగుతుండగా, పాలక సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారని, అధికారులు అందుకు వంతపాడుతున్నారని ఆరోపిస్తూ ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ప్లేకార్డులతో ధర్నా చేపట్టారు. అవినీతి, అక్రమాలకు సంబంధించిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలను ప్లేకార్డులుగా పట్టుకుని కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విపక్ష కార్పోరేటర్ మిక్కిలేని మంజులనరేంద్ర మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో అధికార పార్టీకి చెందిన కార్పోరేటర్లు చెబితేనే పనులు జరుగుతున్నాయని, అధికారులు వారికే వంతపాడుతున్నారని, కనీసం మా పోన్లు కూడా ఎత్తడం లేదని ఆరోపించారు. ఖమ్మం కార్పోరేషన్ లో అక్రమాలు జరుగుతున్నాయని అనేక దఫాలుగా మీడియాలో వార్తా కథనాలు ప్రచురితమైయ్యాయని, వాటికి కౌన్సిల్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరైనా అక్రమాలు, అవినీతి గురించి మాట్లాడితే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికేసులు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ఎండగడతామని, నగరప్రజలకు తెలియజేస్తామని అన్నారు.

---

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ పరిపాలన



**(వైరా-విజయం న్యూస్)**

కారేపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశం లో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అంటే కేసీఆర్ కేసీఆర్ అంటే అభివృద్ధి అని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. బుధవారం కారేపల్లిలో వైయస్ఎన్ గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, సొసైటీ అధ్యక్షులు వివిధ హొదాలో ఉన్న ప్రజాప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బాణోత్ మదన్ లాల్ ను ప్రకటించడం పట్ల మదన్ లాల్ కు ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ దీవించి పంపిన భానోత్ మదన్ లాల్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరం పనిచేసి భారీ మెజార్టీతో మదన్ లాల్ ను గెలిపించుకుందామని అన్నారు. అనంతరం వైరా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి కెసిఆర్ అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు కేసిఆర్ అభివృద్ధి సంక్షేమం వైపు చూస్తున్నాయని తెలిపారు .పలు రాష్ట్రాల ప్రజల నాయకుల విజ్ఞప్తి మేరకే దేశంలో సంక్షేమ పథకాలు అందాలి అని బీఆర్ఎస్ పార్టీని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు .వైరా నియోజకవర్గంలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఎలాంటి విభేదాలు లేకుండా మనమంతా ఒక కుటుంబంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేద్దామని స్థానిక శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ సూచనలను పాటిస్తు ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఉండి పార్టీ అభివృద్ధి ధ్యేయం గా ముందుకు పోదామని ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతలు చేపట్టి అభివృద్ధి సంక్షేమ ఆగకుండా ముందుకు పోయేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సైనికులు కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరిస్తూ అభ్యర్థులు గెలిపే దేయంగా పనిచేయాలన్నారు. నేను అందరివాడిని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఆపదొచ్చిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి కాపాడుకుంటానని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరూ నాకు ఒకటేనని ఇది ఒక కుటుంబం అని అన్నారు .ఈ కార్యక్రమంలో కారేపల్లి మండలంలోని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ టార్గెట్ 'ఆ ఇద్దరే'నా..?

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో అచ్చిరాని ప్రాంతం ఏదైనా ఉందంటే అది ఖమ్మం జిల్లానే.. టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతం కాలేదు.. అన్ని జిల్లాలో ఒక రకంగా పార్టీ ఉంటే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరోరకంగా ఉంది.. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఉండేది.. 2014, 2018 ఎన్నికల్లో చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతమైన రిజల్ట్ వచ్చి ప్రభుత్వాన్ని ఫామ్ చేయగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం కేవలం ఒకే ఒక్క సీటుకే పరిమితమైంది. ఒక రకంగా చెప్పాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఖమ్మం జిల్లా ఐరెన్ లెగ్ అన్నట్లుగా ఉంది.. అయితే రెండు ఎన్నికలకు సింగిల్ సీటుకే పరిమితమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కారు పార్టీ ఈ సారైన స్పీడ్ పెంచుదామనుకుంది. కానీ గేరు మార్చే ఎక్స్ లెటర్ వైర్ తెగినట్లు బలం పెంచుకుందామని అనుకునే సమయానికి కీలక నేతలు జారిపోయారు.. పోయినోళ్లు పోతేమాయే.. ఉన్నోళ్లనైనా రక్షించుకుందామనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ తన వ్యూహానికి పదునుపెట్టింది.. ఇప్పటికే రెండు సార్లు గెలిచి మూడవ సారి హ్యాట్రిక్ సాధించేందుకు ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కీలకం కానుంది.. కనీసం ఈ జిల్లాలో ఐదు స్థానాలనైనా గెలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.. అదే జరగాలంటే బీఆర్ఎస్ లో చాలా మార్పులు తీసుకరావాలని భావించిన సీఎం కేసీఆర్, అందుకు పదను పెట్టారనే చెప్పాలి.. వెళ్లినోళ్లు వెళ్లిపోయారు.. ఉన్నవాళ్లనైనా వాళ్లతో వెళ్లకుండా చూసుకోవాలి.. దాంతో పాటు అందర్ని కలుపుకుని పోవాలని భావించిన సీఎం కేసీఆర్ పార్టీలో అసమత్తిగా ఉన్న నేతలను కాకా పట్టే ప్రయత్నంలో నిమగ్నమైయ్యారు. వారితో నేరుగా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు.. బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తే, ప్రభుత్వం వచ్చిన తరువాత కీలక పదవులను ఇస్తామని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు.. మొత్తానికి బుజ్జగింపులు మంచివే అయినప్పటికి ఎంత వరకు సక్సెస్ అవుతాయనేది ప్రశ్న.

### వ్యూహం మార్చిన బీఆర్ఎస్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ సక్సెస్ అయ్యేందుకు, సీట్లు గెలిపించేందుకు సీఎం కేసీఆర్ తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్, జిల్లాలోని పార్టీ ముఖ్యనాయకులు చేజారిపోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఆయన వ్యూహం మార్చినట్లే తెలుస్తోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఇంచార్జ్ ను నియమించి, రాజకీయ వ్యూహాలకు పదును పెట్టింది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలతో మాట్లాడటం, సమన్వయం చేయడం, ప్రచారంలో పాల్గొనే విధంగా చేయడం, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేయాల్సిన కార్యక్రమాలను నడిపించే నాయకులు కావాలని సీఎం కేసీఆర్ భావించారు. అందుకు గాను ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంచార్జ్ ను నియమించింది. ఖమ్మం నియోజకవర్గంతో పాటు, వైరా నియోజకవర్గానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఇంచార్జ్ గా నియమించింది. అలాగే భద్రాచలంకు ఎమ్మెల్యే తాతామధుసూదన్, కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, పాలేరుకు కందాళ ఉపేందర్ రెడ్డి,అశ్వరరావుపేట, మధిరకు ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు,పినపాకకు ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, సత్తుపల్లికి రాజ్యసభ సభ్యుడు బండి పార్ధసారథిరెడ్డిలను ఇంచార్జ్ లుగా నియమించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను వారికి అప్పగించారు. అంతే కాకుండా ఎన్నికల ప్రచారం, సమన్వయం, పార్టీలో చేరికలు తదితర అంశాలను ఇంచార్జ్ లకు నియమించారు.

### ఆ ఇద్దరే టార్గెట్...?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందాలంటే కచ్చితంగా రాజకీయ వ్యూహం అవసరం. అందుకే రాజకీయ చాణిక్యుడైన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఖమ్మం జిల్లా రాజకీయాలపై కన్నేసినట్లే కనిపిస్తోంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వెళ్లిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సీఎం కేసీఆర్ టార్గెట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ ఇద్దరి వల్ల ప్రమాదం ఉందని భావించిన సీఎం కేసీఆర్ వారి ఇద్దరిపై గురిపెట్టి రాజకీయంగా దెబ్బతీయాలనే ఆలోచనతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఆ ఇద్దరిపై అవకాశం దొరికినప్పుడల్లా విమ్మర్శలు చేయాలని నిర్ణయించారు. దీంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు ఎంపీలు గాయత్రి రవి, పార్ధసారథిరెడ్డి, నామా నాగేశ్వరరావులు ప్రతిపక్ష పార్టీల నాయకులపై విమ్మర్శల హస్త్రాలను సంధిస్తున్నారు. తట్టెడు మట్టి పోయనోళ్లు ఖమ్మంలో పోటి సే హక్కు ఉందా..? అని ఆరోపిస్తూ అభివద్ధిపై ఎక్కడకు చర్చకు రమ్మన్న వస్తానంటూ కాంగ్రెస్ పార్టీపై సవాల్ చేస్తూ ప్రసంగిస్తున్నారు. అలాగే తాతామధు, గాయత్రి రవి, పార్థసారథి కూడా ప్రతిపక్ష పార్టీలపై నిప్పులు కురిపిస్తున్నారు. ఆ ఇద్దరు నేతలను టార్గెట్ గా చేసుకుని వారిపై వ్యక్తిగత విమ్మర్శలు చేస్తున్నారు. దీంతో తుమ్మల నిశబ్ధం పాటిస్తున్నప్పటికి పొంగులేటి మాత్రం అందుకు తగ్గట్లుగా దీటైనా సమాధానాలిస్తూ ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక నేతలను దూరం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ అందుకు తగిన ఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమైంది. రాజకీయ శత్రువులుగా భావించే ఆ ఇద్దరిపై విమ్మర్శనాస్త్రాలను సంధిస్తూనే ఎన్నికల ప్రచారంలో దూసుకపోతున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి వ్యూహాలను మారుస్తుందో..? తను అనుకున్న లక్ష్యాన్ని ఎలా నేరవేరుస్తుందో..? వేచి చూడాల్సిందే...

# ఖమ్మంలో కాంగ్రెస్ జోష్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం షూరు చేసింది.. మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచార నగారాన్ని మోగించారు.. ఖమ్మం నగరంలోని 3వ డివిజన్ నుంచి గడపగడపకు కాంగ్రెస్ పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాబోయే ఎన్నికలకు సిద్ధమవుతూ దూకుడు పెంచారు. ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు, ఖమ్మం పీసీసీ సభ్యులు మహ్మద్ జావిద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కార్పోరేటర్లు మల్లీడు వెంకటేశ్వర్లుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి తొలుత స్థానికంగా ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అందరి చూపు... కాంగ్రెస్ వైపే ఉందని.... రాష్ట్రం యావత్తు హస్తం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. రూ.500కే వంట గ్యాస్, రూ. 5లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం, రెండు లక్షల రైతు రుణమాఫీ ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఖచ్చితంగా కాంగ్రెస్ దే అధికారమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు.

### ఖమ్మంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం: జావిద్

ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని ఖమ్మం నియోజవర్గ పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు, నియోజకవర్గ అభ్యర్థి కోసం దరఖాస్తు చేసుకున్న మహ్మద్ జావిద్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి బలంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, ప్రభుత్వ పెద్దలు అభివద్ధి పేరుతో చేస్తున్న అక్రమాలు, అవినీతిని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఎన్నో ప్రభుత్వ అభివద్ధి పనులకు అక్రమాలు, అవినీతి జరిగిందని పత్రికలు, మీడియా కోడై కూస్తుందని, అయినప్పటికి పట్టించుకునే నాథుడే కరువైయ్యారని, అడిగితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. ఇవ్వన్ని ప్రజలు ఆలకిస్తున్నారని, కచ్చితంగా సరైన సమయంలో అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్న బీఆర్ఎస్ పెద్దలకు రిటన్ గిఫ్ట్ ఇస్తారని అన్నారు.

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా : మువ్వా విజయ్

ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లాగా ఉందని, రాబోయే ఎన్నికల్లో 10కి పది స్థానాలు కచ్చితంగా గెలుస్తున్నామని డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జోస్యం చెప్పారు. గత ఎన్నికల్లో కన్నులొట్టబోయినట్లుగా స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించారని, అది కూడా తెలుగుదేశం నేతలు కొంత కష్టపడి ఉంటే కచ్చితంగా గెలిచేవారని అన్నారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసలు లేదని, గెలిచే అవకాశమే లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కార్పొరేటర్ లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్, ముస్తాఫా, కొప్పెర ఉపేందర్, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఇమామ్, దుంపల రవికుమార్, బోడా శ్రావణ్ కుమార్, గుడిపూడి రజనీకాంత్, కాంపాటి వెంకన్న, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, శ్రీ కళా రెడ్డి, బాణోత్ జ్యోత్స్న, ఆరీఫ్, కె. చంద్రశేఖర్, చల్లా రామకృష్ణ రెడ్డి, రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, ఉపేందర్, హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో వేడుకగా శ్రీ కృష్ణాష్టమి..!

**ఖమ్మం, సెప్టెంబర్ 6(విజయంన్యూస్):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు చిన్ని కృష్ణుడు ,గోపికలు, రాధ వేషధారణలో అలరించారు. పిల్లనగ్రోవి ఊదుతూన్న చిన్ని కృష్ణుని చుట్టూ గోపికలు చేరి నృత్యాలు చేసే సన్నివేశాలు అబ్బురపరిచాయి. చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకల్లో ఆనందోత్సవాలతో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు నేటితరం విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని సంస్కృతులకు చెందిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా వివిధ ఆచారాల వ్యవహారాలు విద్యార్థులు తెలుసుకునే అవకాశం లభిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మంకు మరో షాదిఖానా

**సీక్వెల్ పక్కన రూ.40 కోట్ల విలువైన భూమిని కేటాయించిన ప్రభుత్వం**
**జీవో విడుదల చేసిన ప్రభుత్వం.. హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం ముస్లీలు**
**సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ పోటోలకు క్షీరాభిషేకాలు**



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో ముస్లీం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం శుభవార్తను ప్రకటించింది. ఖమ్మం నగర నడిబొడ్డున మరో షాదికానను మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేసింది. దీంతో ఖమ్మం నగరంలోని ముస్లీం సోదరలుందరు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం నగరం విస్తరించడం, ముస్లీం సోదరుల జనాభా పెరగడం షాదిఖానా ఒక్కటే ఉండటంతో ముస్లీం సోదరులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముస్లీం సోదరులు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ ను కలిసి పరిస్థితి వివరించారు. మరో షాదిఖానాను నిర్మాణం చేయాలని కోరారు. దీంతో స్పందించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మంలో మరో షాదిఖానా నిర్మాణం కోసం ప్రయత్నం చేశారు. సీఎం కేసీఆర్ కు, హెూమంత్రి మహ్మద్ అలికి వినతి చేశారు. దీంతో సీఎం కేసీఆర్ స్థల సేకరణకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఖమ్మంకు సెంటర్ గా ఉన్న సిక్వెల్ రిస్టాట్ పక్కనే ప్రభుత్వ భూమిని నియమిస్తే సరిపోతుందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సీఎం కేసీఆర్ ను కోరగా ఆయన తక్షణమే మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు. ఖమ్మం నగర నడిబొడ్డున సీక్వెల్ పక్కన 1.20 ఎకరాల రూ.40 కోట్ల విలువైన భూమిని రెండవ షాదిఖానా నిర్మాణం కోసం కేటాయించారు. దీంతో సమాచారం తెలుసుకున్న ఖమ్మం నగర ముస్లీం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

**సీఎంకు ధన్యవాదాలు చేసిన**

ఖమ్మం నగర ముస్లీం సోదరుల సమస్య సమాచారం తెలుసుకున్నసీఎం కేసీఆర్ వారికి 1.20 ఎకరాల విస్తీరణం కల్గిన భూమిని షాదిఖానా నిర్మాణానికి మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సీఎం కేసీఆర్ కు, హెూమంత్రి మహ్మూద్ అలీ, ఐటీశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశు ద్ధితో ముందుకు వెళుతుందని, వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా పని చేస్తుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో రెండవ షాదిఖానా నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయల కేటాయించి, టెండర్ ప్రక్రియ ప్రారంభం అయిందని త్వరలోనే నూతన అధునాతన షాదిఖాన నిర్మించి ముస్లిం సోదరుల అవసరార్థం అనదజేస్తాం పేర్కొన్నారు. తన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఅర్ స్పందించి షాదిఖానా కు సంబందించిన జీవోను విడుదల చేసిన కేసీఅర్ కి, హెూం శాఖ మంత్రి మహమూద్ అలీకి , పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

**పాలాభిషేకాలు చేసిన మైనార్టీ, ముస్లీం సోదరులు**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నగరంలో మైనార్టీలకు అండగా నిలబడుతూ నూతన షాది ఖానాకు 70 కోట్ల విలువగల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి 4 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మిఠాయి తినిపించుకుంటూ వారి ఆనందం వ్యక్తం చేసిన ఖమ్మం నగరం మైనార్టీ సోదరులు, రానున్న ఎన్నికల్లో మైనార్టీ పక్షపాతి అజయ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామినిచ్చారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ మాట్లాడుతూ: ఖమ్మం నగరంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గతంలో వారి తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు మైనార్టీలకు అండగా నిలబడుతూ చిరస్థాయిగా నిలిచిపోయే షాదీ ఖానాల కు రూపు దాల్చారని హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ మాట్లాడుతూ: మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం నూతన షాది ఖానా మంజూరు చేసి నిధులు విడుదల చేయడం మైనార్టీల పట్ల వారికి ఉన్న చిత్తశు ద్ధిని చాటుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ మక్బూల్ మాట్లాడుతూ: మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో ఇటీవల కాలంలో శంకుస్థాపన చేసుకున్న రెండవ షాది ఖానాకు నిధులు మంజూరు కావడం సంతోషకరమని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మైనార్టీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మైనార్టీలకు భారీ స్థాయిలో నిధులు కేటాయిస్తూ అండగా నిలబడడం హర్షనీయమని మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ మాట్లాడుతూ: మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మైనార్టీల పక్షపాతని గతంలో వారు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నారని అందులో భాగంగా నూతనంగా మంజూరు చేసిన షాది ఖానాకు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసి మైనార్టీల ఆశాజ్యోతి గా మరోసారి రుజువు చేసుకున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వానికి మంత్రి గారికి మైనార్టీ సమాజం ఎల్లవేళలా రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపిన నగర మైనార్టీ అధ్యక్షుడు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బాజీ బాబా, నగర విద్యార్థి విభాగం సాద్, షాది ఖానా కమిటీ సభ్యులు సలీం, ముజాహిద్, ఫయాజ్, అబ్దుల్ ఖయ్యూం, అబ్దుల్ కరీం, పాన్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోసిన్, షారుక్, తాజుద్దీన్, మున్నా, ఖాద్రి, సాజిత్ ఇతర మైనార్టీ నాయకులు చోటు అజీమ్, నాగులు, అజీజ్, ఆఫ్రోజ్, ఇల్లియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచి మండలంలో బీటీ రోడ్లు మంజూరు

**హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసిన ప్రజలు**





**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలంలోని పలు గిరిజన గ్రామాలకు అనుసంధానం చేసే బీటీ రోడ్లను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. ఈ మేరకు జీవోను విడుదల చేయడంతో ఆయా గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కూసుమంచి మండలంలోని బూరెన్ గుట్ట తండా నుండి గోరిల్లపాడుతండా వరకు రూ.1.30కోట్ల నిధులు మంజూరు చేయగా, గోరిల్లాపాడుతండా నుండి రాజుపేట వేణుగోపాలస్వామి గుడి వరకు రూ.1.35కోట్ల నిధులతో రోడ్లను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బురెన్ గుట్టతండా వాసులు, గోరిలపాడుతండా వాసులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బానోతు శ్రీనివాస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని గోరిల్లపాడుతండా గ్రామపంచాయతీ పరిధిలోని గోరిల్లపాడుతండా నుంచి అజ్మీర్ హీరామాన్ తండా, బురెనిగుట్ట తండా, చాంప్లా తండాలకు గతంలో రోడ్డు లేక ప్రజలు, తండా వాసులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తండాల ప్రజల అవసరాలను గుర్తించిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బీటీ రోడ్లు మంజూరు చేయించి నిధులను మంజూరు చేయించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ప్రజల చిరకాల కోరిక తీర్చిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి హ్యాట్రిక్ తెరాస ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరుగుతుందని, రెండవసారి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం బూరెని గుట్ట తండా సర్పంచ్ మూడు కోట్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు